# మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యం

- మిడ్‌మానేరు జలాశయంలో 80 వేల చేపపిల్లల విడుదలకు శ్రీకారం
- ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్



వేములవాడ రూరల్ : చేపపిల్లలను వదులుతున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్

వేములవాడ రూరల్, అక్టోబర్ 27 : మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో మిడ్‌మానేరు పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో ఉచితంగా 80 వేల చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నారన్నారు. ఈ నెల 4న మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్ఎండీలో చేప పిల్లలను విడుదల చేశారని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 53 కోట్ల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మికధార్మిక క్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. మన ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఇప్పటికే వేములవాడలో 50 కోట్లతో యారన్ డిపో, రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తుచేశారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిసరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, అనదపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి, తహసీల్దార్ మహేశ్, మత్స్యకార్మికులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారభం..

మండలంలోని అనుపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్యపడొద్దని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయనుందన్నారు. అనంతరం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాంపెల్లి సొసైటీ చైర్మన్ సల్మాన్‌రెడ్డి, వైస్ చైర్మన్ శీలం రాంచంద్రరెడ్డి, డైరెక్టర్లు కాశ శ్రీనివాస్, బొజ్జ భారతి, సిలువేరి సత్తయ్య, నాగరాజు, రవి, నర్సయ్య, నాయకులు రాజు, ఆగయ్య, సత్తయ్య, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

కోనరావుపేట: నిమ్మపల్లిలో పాత్రికేయులు డప్పుల కరుణాకర్, నరేశ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెంది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులనుపరామర్శించారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్ ఉన్నారు.

## 'ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలి'



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాల మహానాడు మండలాధ్యక్షుడు వెంకటస్వామి, సంఘ నాయకులు

మానకొండూర్, అక్టోబర్ 27: రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని మాల మహానాడు మండలాధ్యక్షుడు బొల్లం వెంకటస్వామి కోరారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు– తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మాలల మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం మండల కేంద్రంలోని మాల సంఘం భవనంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 25న భద్రాచలంలో ప్రారంభమైన మాలల మహా పాదయాత్ర నవంబర్ 10న మానకొండూర్ నియోజకవర్గ కేంద్రానికి వస్తున్నదని తెలిపారు. ఈ పాదయాత్రలో మండలానికి చెందిన మాల కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మానకొండూర్ మాల సంఘం అధ్యక్షుడు వేల్పుల రాములు, గౌరవాధ్యక్షుడు ఉండింటి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శులు ఉండింటి ఆంజనేయులు, తడకపెల్లి నారాయణ, ఉపాధ్యక్షులు ఉండింటి శ్యాంసన్, గంజి శ్రీనివాస్, బొల్లం నారాయణ, దాసం మల్లిక, కోశాధికారి బొల్లం మల్లేశం, ముఖ్య సలహాదారులు ఉండింటి అశోక్, బొల్లం రామస్వామి, యూత్ సభ్యులు బొల్లం నారాయణ, కూన నవీన్, బత్తుల మహేశ్, తడకపెల్లి సంపత్, హన్మండ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బందులు

గంగాధర, అక్టోబర్ 27: గంగాధర మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయకుండా ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతున్నదని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం మిల్లులను కేటాయించకపోవడంతో ధాన్యం కొనుగోలు ప్రారంభం కాలేదని తెలిపారు. అకాల వర్షాలు పడే ఆస్కారం ఉన్నందున రైతులు తక్కువ ధరకు కల్లాల వద్దను వ్యాపారులకు ధాన్యం అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. ధాన్యం ఎప్పుడు తూకం వేస్తారో తెలియక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని, త్వరగా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతులు ఇబ్బంది పడకుండా సకాలంలో ధాన్యం కొనుగోళ్లు జరిగాయని గుర్తు చేశారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలన్నారు.

## హామీలు అమలు చేయాలి

వీణవంక, అక్టోబర్ 27: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని మండలానికి చెందిన ఉద్యమకారులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వారు మాట్లాడుతూ, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, పెన్షన్‌ను వెంటనే ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడు పెరుమాండ్ల సంపత్, కండె మహేందర్, సంఘి గట్టయ్య, చింతల రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

ఇల్లందకుంట, అక్టోబర్ 27: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల సమన్వయ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. పేదల పక్షాన దేశవ్యాప్తంగా నిరాటంకంగా పోరాడుతున్నది ఎర్ర జెండానేనన్నారు. బీజేపీ పాలనలో దేశంలోని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, లైంగిక వేధింపులు, హింస పెరుగుతున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, 10 నెలలు దాటినా వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఇక్కడ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అశోక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శంకర్, నాయకులు శ్రీకాంత్, సంతోష్, మల్లయ్య, రాజేందర్, ఓదెలు, సంపత్, మల్లేశ్, విక్రమ్, వెంకటేశ్వర్లు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

## ఆలయ కమిటీ ఉత్కంఠకు తెర

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 27: మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి నూతన ఆలయ కమిటీ విషయంలో గొడవలవుతున్నాయని భావించిన తరుణంలో పోలీసులు సైతం అక్కడికి చేరుకున్నప్పటికీ.. ప్రస్తుతం కొనసాగుతున్న కమిటీ ఆధ్వర్యంలోనే బ్రహ్మోత్సవాలు జరపాలని నిర్ణయించారు. ఆదివారం గ్రామస్తులందరి సమక్షంలో నిర్వహించిన సమావేశంలో బ్రహ్మోత్సవాలను ప్రస్తుతమున్న అధ్యక్ష, ఉపాధ్యక్షులైన గడ్డం జితేందర్, గంట వెంకటేశ్ నిర్వహించాలని నిర్ణయించారు. వారితో పాటు మరికొంత మంది అనుభవమున్న కమిటీ సభ్యులను తీసుకొని ఏ ఆటంకం లేకుండా ఉత్సవాలు జరపాలన్నారు. కాగా, అంతకు ముందు ఆలయ ప్రాంగణంలో మాటామాటా పెరిగి వర్గాల మధ్య గొడవలవుతాయనుకుని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ప్రశాంతంగా కొనసాగి ఏ ఆటంకం లేకుండా నిర్ణయమైపోగా అందరు సంతృప్తిని వ్యక్తం చేశారు. నంది కిషన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సందుపట్ల లక్ష్మారెడ్డి, లింగాల సన్నీ, పలు కుల సంఘాల సభ్యులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గాలిపెల్లి విద్యార్థి ఎంపిక



రుచిత్ రెడ్డి

ఇల్లంతకుంట, అక్టోబర్ 27 : మండలంలోని గాలిపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అంకిళ్ల రుచిత్ రెడ్డి అండర్–17 విభాగంలో రాష్ట్ర స్థాయికి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని ఆదివారం ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోదావరి ఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో గత నెల 28 నుంచి 30 వరకు నిర్వహించిన పోటీల్లో ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

## పారిశుధ్య కార్మిక సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు
- కాంటాక్టు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు

కలెక్టరేట్, అక్టోబర్ 27 : రాజన్న దేవస్థానంలో ఒప్పంద పద్ధతిగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కోరారు. ఈ మేరకు ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కేంద్రంలోని కార్మిక భవన్‌లో వేములవాడ దేవస్థాన పారిశుధ్య కార్మిక సమస్యలపై జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కార్మికులందరిని కాంట్రాక్టు బేసిక్‌లో కాకుండా దేవస్థాన ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పని భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే అదనపు పని గంటలకు అదనపు వేతనం చెల్లించాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, కనీస వేతనాలు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విధంగా రూ. 26,900 ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని దేవస్థాన కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, పెంట ప్రవీణ్, రమేశ్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయాన్ని తనిఖీ చేసిన ఈవో



లడ్డూని పరిశీలించి చూస్తున్న ఆలయ ఈవో

వేములవాడ టౌన్, అక్టోబర్ 27 : రాజన్న ఆలయంలోని వివిధ విభాగాలను ఆదివారం ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆలయంలో లడ్డూ కౌంటర్‌ను, ఆలయ కల్యాణకట్టను, కోడెల బుకింగ్ కౌంటర్, బెల్లం అమ్మకాలను, కొబ్బరికాయల అమ్మకాన్ని, ఆలయ కళాభవన్‌లో భక్తులు కల్యాణం నిర్వహించుకునేందుకు చేసిన ఏర్పాట్లు, ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించారు. గోశాలలో కోడెలకు, ఆవులకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. భక్తులు ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా? అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈవో వెంట ఆలయ ఈఈ రాజేశ్, డీఈ మహిపాల్‌రెడ్డి, ఏఈవో శ్రవణ్, ఆలయ పర్యవేక్షకుడు తిరుపతి రావు, ఏఈ రాంకిషన్‌రావు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఐకేపీ సెంటర్లు, ప్రాథమిక వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు ఎక్కడా కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే అన్ని సెంటర్లకు మిల్లులు అలాట్‌మెంట్ చేసి కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాముల కుమార్, ఉపాధ్యక్షుడు మేకల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, కార్యదర్శి చీదురాల శ్రీనివాస్ రెడ్డి, యువమోర్చా మండలాధ్యక్షుడు నరేడ్ల చైతన్య రెడ్డి, ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు మండల సాయిబాబా, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ పంజాల వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


